# చిట్టి కథ

- జెన్



## పచ్చళ్లు

‘పచ్చళ్లు ఎక్కువగా
తింటున్నట్టున్నావ్.
అంతిష్టమా?’
అడిగాడు డాక్టర్.
‘కాదు. అవసరం’ చెప్పాడు
సైకిల్ మీద పచ్చళ్లు
అమ్ముకునే చిరు వ్యాపారి.
ఎవరూ కొనని పచ్చళ్లే
అతనికి పప్పూ కూరలు.



## అబద్ధం

‘ఐ లవ్ యూ..’
‘అది అబద్ధమైతే..’
‘జీవితాంతం
అదే అబద్ధం
చెబుతూ బతికేస్తా’



## ఇద్దరు

ఒక జూస్
ఆర్డర్ చేశాడు.
‘పిసినారి’
అని తిట్టుకుంది.
రెండు స్ట్రాలు
తెప్పించాడు.
‘సరసుడే’
అని మురిసింది.



## కన్నీళ్లు

ఆమె..
అతనితో
వాగ్వాదం తర్వాత
రెస్ట్‌రూమ్‌కు
వెళ్లిన ప్రతిసారీ
వాష్ బేసిన్
ఉప్పు నీటితో
స్నానం చేస్తుంది.



## కాలం

‘మీ ఇద్దరి జోడీ
బావుంటుంది’
- ఫేర్‌వెల్ పార్టీలో
ఫ్రెండ్స్ (2003)
‘మీరిద్దరూ ఇంకా
టచ్‌లోనే ఉన్నారా?’
-పూర్వ విద్యార్థుల
సమావేశంలో
ఫ్రెండ్స్ (2023)